తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
5 జూన్ 2025
పేజీలు : 08

# రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

- **స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*లింగాల గణపురం, జూన్ 04 (జనంసాక్షి) : రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరిగిందని,అధికా రులు ఒకటికి రెండుసార్లు పరిశీలించాకే లబ్ధిదారుల ఎంపిక చేశారని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవస రం లేదని మొదటి విడతలో రాని అర్హులకు రెండవ విడతలో అవకాశం వస్తుందని,కావాలని కొంత మంది రాజకీయం చేయాలని చూస్తున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.*



లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్లలోని కేబీఆర్ గార్డెన్స్ లో రఘునాథపల్లి మండలం నమిలిగొండ లోని వెంకటేశ్వ ర గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన ఆయామండలాల ఇంది రమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లింగాల ఘనపూర్, రఘునాథపల్లి మండలాల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. అనంతరం ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదల కు పక్కా ఇల్లు ఇచ్చి వారి స్వంత ఇంటి కల సాకారం చేసే ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. నియోజకవ ర్గంలో 175కోట్లతో 3వేల500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు.ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున నాలుగు విడతలలో లబ్ధిదారులకు అందించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీ యాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిం దని అన్నారు.అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంటపెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపికచేశారాని అన్నారు.మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరిం చారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఎవరో చెప్పిన మాట లువిని ఆగం కావద్దని, కావాలని కొంత మంది రాజకీ యం చేయాలని చూస్తున్నారని అన్నారు. మిగతా 8లో..



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

- **ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**పరకాల, జూన్ 4 (జనం సాక్షి):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదవాడి సొంతింటి కల నెరవేరుతుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.బుధవారం నియోజకవర్గంలోని ఆత్మకూరు మండల కేంద్రం, పెంచికలపేట గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డిపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని అన్నారు.ప్రభుత్వ నిబంధన మేరకు సూచించిన విధంగా వివిధ దశలకు ఇంటి నిర్మాణం బిల్లులను చెల్లించడం జరుగుతుందని, ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ మిగతా 8లో..

# ప్రజల భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

- **భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సుల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్ బ్యూరో,జూన్ 4 (జనం సాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలన్నదే లక్ష్యమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.బుధవారం రోజున లోకేశ్వరం మండలంలోని పొట్టపల్లి (బి),నర్సాపూర్ (జి)మండలంలోని బూరుగుపల్లి (కె) గ్రామాల్లో నిర్వహించిన భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సుల్లో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు భూ భారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు.గ్రామస్తులు అందరూ రెవెన్యూ సదస్సుల్లో పాల్గొని తమ భూ సమస్యల వివరాలను అధికారులకు తెలియజేయాలని సూచించారు.పొట్ట పల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ప్రత్యక్షంగా రైతులను కలసి వారి భూ సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల వివరాలు పరిశీలించి అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. ఆనంతరం బూరుగుపల్లి (కె)గ్రామానికి వెళ్లిన కలెక్టర్ అక్కడ జరిగిన రెవెన్యూ సదస్సులో మాట్లాడుతూ, ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం పొందనున్నాయి తెలిపారు. జూన్ 3 నుండి 20వ తేదీ వరకు రెండో విడత భూ భారతి సదస్సులు జరుగనున్నాయని మిగతా 8లో..

# పిఎంఎస్ఎస్వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి బలోపేతానికి కృషి

- **జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..**
- **శాశ్వత ప్రాతిపదికన మౌళిక సదుపాయాల కల్పనకు వెంటనే నివేదిక సమర్పించాలని అధికారులకు ఆదేశించిన కలెక్టర్...**



వరంగల్ ప్రతినిధి, జూన్ 4 **(జనంసాక్షి):** రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పి ఎం ఎస్ ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో శాశ్వత ప్రాతిపదికన అవసరమగు మౌళిక సదుపాయాల కల్పనకు వెంటనే నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం కేఎంసీలోని పి ఎం ఎస్ ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి హాజరు రిజిస్టర్ పరిశీలించి, ఆలస్యంగా విధులకు విధులకు హాజరై ఇద్దరు డాక్టర్లు, హెడ్ నర్స్ నుండి సంజాయిషీ కోరాలని పర్యవేక్షకులను ఆదేశించారు.ఆసుపత్రి మొత్తం డాక్టర్లు, అధికారులతో కలియతిరిగి ఆసుపత్రికి కావలసిన అవసరాల గురించి ఆరా తీశారు. అందుతున్న వైద్య సేవల గురించి రోగులను నేరుగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో శానిటేషన్, సివిల్, ఎలక్ట్రికల్, వాటర్, ఎక్విప్మెంట్, తదితర సమస్యలను అధిగమించుటకు, వివిధ విభాగాల ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులతో నియమించిన బృందం, పీఎంఎస్ఎస్ వై ఆసుపత్రిలో శాశ్వత ప్రాతిపదికన అవసరమగు సదుపాయాల కల్పనతో పాటు ఎంజీఎం ఆసుపత్రిలో అత్యవసరంగా కావలసిన అవసరాలపై క్షేత్రస్థాయిలో కూలంకషంగా పరిశీలించి జూన్ 6వ తేదీ నాటికి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఫార్మసీలో ఈ ఔషధీ ప్రకారం మందుల నిల్వలను పరిశీలించారు. ఆసుపత్రిలో హిటింగ్ వెంటిలేషన్ ఏర్ కండిషన్ సిస్టం మరమ్మత్తులతోపాటు ఆపరేషన్ థియేటర్లలో ఏయిర్ కండిషన్లు ఏర్పాటు చేయాలని, 5 అంతస్తులు గల ఆపరేషన్ థియేటర్ జూన్ 10వ తేదీ లోగా రోగులకు సేవలు అందించుటకు అందుబాటులోకి రావాలని ఆదేశించారు. డయాలసిస్ కేంద్రంలో అదనంగా పెంచిన ఏడు పడకలు, బ్లడ్ ప్యూరిఫైయింగ్ థియేటర్, రోగులు వారి అటెండెన్స్ ల కొరకు షెడ్, ఇందిరా మహిళా క్యాంటీన్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, డాక్టర్ మురళి, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత,ఎన్పిడిసిఎల్ ఎస్ ఈ గోపాల్ రెడ్డి టీజీ మిగతా 8లో..

# ఫార్మసీ ఆఫీసర్లు అందరూ మందులను పోర్టల్‌లో ఎంట్రీ చేయాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్

**మహబూబాబాద్ బ్యూరో , జూన్ 04(జనంసాక్షి):** బుధవారం జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో ఫార్మసీ ఆఫీసర్లకు ఫ్యామిలీ ప్లానింగ్ లాజిస్టిక్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో ఫార్మసీ ఆఫీసర్లు అందరూ ఫ్యామిలీ ప్లానింగ్ సంబంధించిన, తాత్కాలిక పద్ధతులైన అంతరా ఇంజక్షన్స్, ఓరల్ పిల్స్, ఐయుసిడి, జిల్లాకు వచ్చిన మందులు అన్నీ కూడా పోర్టల్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. అదేవిధంగా వర్షాకాలంలో మందు లన్నీ మూడు నెలల స్టాక్ ఉంచుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సారంగం, డిప్యూటీ డెమో కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకే టర్ కెవి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, లోకియా, ఫార్మసీ ఆఫీసర్ రామారావు, డిపిఓ



నీలోహన, డిడిఎం సౌమిత్, సూపర్వైజర్ రవి, రాజ్యలక్ష్మి విసిసిఎం, ఫార్మసీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# చీకటి బతుకుల్లో వెలుగులు నింపిన సింగరేణి

- మ్యూజియం ఏర్పాటు అవశ్యకం
- తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు గురజాల రవీందర్ రావు

**రామకృష్ణాపూర్, జూన్ 04 (జనంసాక్షి) :** రత్నగడ్డ, సిరుల తల్లి సింగరేణిలో మ్యూజియం ఏర్పాటు చేయాల్సిన అవశ్యకత ఉందని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు, క్యాతనపల్లి మాజీ సర్పంచ్ గురజాల రవీందర్ రావు అన్నారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని సివి రామన్ పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎందరో చీకటి బతుకుల్లో వెలుగులు నింపిన సింగరేణిలో నేడు భూగర్భ గనులు మూత పడి, నాటి చరిత్ర కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందని అవేదన వ్యక్తం చేశారు. 20 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి నుండి నేడు ఉపరితల గనులతో 70 మిలియన్ టన్నుల ఉత్పత్తికి చేరి వేల కోట్ల లాభాల ఆర్జిస్తున్న సింగరేణి యాజమాన్యం కొత్తగూడెం, గోదావరిఖని, బెల్లంపల్లి, హైదరాబాద్ లాంటి ప్రాంతాల్లో ఉన్నటు వంటి ప్రజలకు సింగరేణి చరిత్ర తెలిసేలా మ్యూజియంలు ఏర్పాటు చేసి, సింగరేణి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని ఆకాంక్షించారు. మ్యూజియం ఎందుకు ఏర్పాటు చేయాలనే విషయంపై క్లుప్తంగా వివరించారు. స్టాక్ ఎక్స్ఛేంజ్ లో సింగరేణి మొట్ట మొదటిదని, నైజాం కాలంలో దక్కన్ కంపెన్ లిమిటెడ్ ద్వారా బొగ్గు గనులను నిర్మిస్తే, కాలక్రమేణ తెలంగాణలో సింగరేణి పేరు గాంచిందని తెలిపారు. మొదట్లో ఇల్లందు ఏరియాలో బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని అప్పటి అధికారి విలియం కింగ్ గుర్తించి సింగరేణికి పునాది వేశారన్నారు. నాటి నుండి నేటి వరకు భూగర్భ గనులు, ఆ తర్వాత ఉపరితల గనుల ద్వారా పది రెట్లు అధికంగా బొగ్గు ఉత్పత్తి సాధిస్తున్న సింగరేణి ఎన్నో కుటుంబాలలో వెలుగులు నింపుతున్నదని పేర్కొన్నారు. కాబట్టి మ్యూజియంలు ఏర్పాటు చేసి మొట్ట మొదటి మేనేజర్, జనరల్ మేనేజర్, ఎంజిఎం, సిఎంఓ, సి అండ్ ఎండి లు ఇలా 200 డిపార్ట్మెంట్ ల గురించి ప్రదర్శించాలని సూచించారు.



అలాగే నేటి తరానికి తట్ట, చమ్మస్, లాడిస్, నాటి కాలం నాటి క్యాంటీన్, టోపీ, లైట్లు, బూట్లు అనేక రకాల వస్తువులను చూపాలంటే మ్యూజియం అనేది అత్యవసరం కాబట్టి తప్పనిసరిగా యాజమాన్యం ఏర్పాటు చేయాలని ప్రధానంగా డిమాండ్ చేశారు. రైలు నిలయం, బస్సు భవనం ఉన్నట్టే సింగరేణి మ్యూజియం ఏర్పాటు దిశగా అటు సింగరేణి, ఇటు ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరారు. ఈ సమావేశంలో రవీందర్ తో పాటు అడ్వకేట్ కిరణ్ కుమార్ ఉన్నారు.

# కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలి

- టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

**నస్పూర్, జూన్ 4, (జనంసాక్షి):** సింగరేణి యాజమాన్యం కార్మికులకు,వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట నిర్వహించిన ఒక్కరోజు దీక్షా కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు,వనమా వెంకటేశ్వరరావు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిర్యాల రాజిరెడ్డి మాట్లాడారు.సింగరేణి కార్మికులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా సంస్థ నిర్దేశించిన ఉత్పత్తిని సాధిస్తున్నప్పటికీ నేటికీ సూపర్ స్పెషాలిటీ వైద్య సౌకర్యాలు లేకపోవడం అత్యంత బాధాకరమైన విషయమని అన్నారు.రోగి నిర్ధారణ పరీక్షలు,బీపీ, షుగర్ లాంటి జబ్బులకు మందులు సకాలంలో లభ్యం కావడం లేదన్నారు.ఐఎంఈ,పీఎంఈ లలో కార్మికులను వేధించద్దని కోరారు.కంపెనీ హాస్పిటల్ లలో అన్ని రకాల జబ్బులకు స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించాలన్నారు.సింగరేణి హాస్పిటల్ లలో పూర్తిగా శాశ్వత ఉద్యోగులని నియమించాలని, సిపిఆర్ఎంఎస్ కార్డు ఉన్న విశ్రాంత ఉద్యోగులకు వారికి నచ్చిన హాస్పిటల్ లలో వైద్యం చేసుకునే వెసులుబాటు కల్పించాలన్నారు.ప్రతి హాస్పిటల్ లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండే



విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సమ స్యలతో కూడిన వినతిపత్రాన్ని డైరెక్టర్ ఫా కె.వెంకటేశ్వర్లకి అంద జేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్,డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బండి రమేష్,సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్,కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి పాల్గొన్నారు..

# కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు

**బెల్లంపల్లి, జూన్ 4, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు కొనసాగుతున్నాయి. బుధవారం బెల్లంపల్లి మండలం అంకుశం, బట్వాన్ పల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు కొనసాగగా, నెన్నెల మండలంలో చిన్న వెంకటపూర్, ఆవడం, సింగపూర్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సు లు నిర్వహించారు. చిన్న వెంకటాపూర్ లో 29 దరఖాస్తులు, ఆవడం లో 53 దరఖాస్తులు, సింగపూర్ లో 3 దరఖాస్తులు మొత్తం 85 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ మహేంద్రనాద్ తెలిపారు. మండల వ్యాప్తంగా అన్ని



రెవెన్యూ గ్రామాల్లో ఎలాంటి భూ సమస్యలు ఉన్నా దరఖాస్తులు స్వీకరించనున్నామని తహసీల్దార్ తెలిపారు. రెవెన్యూ సదస్సులో నాయబ్ తహసీల్దార్ ప్రకాష్, గిర్ధవర్ సులోచన రాథోడ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు వివిధ రకాల విత్తనాలు ఉచితంగా పంపిణీ



**గంగారం జూన్ 3 (జనంసాక్షి):** ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్య క్రమంలో భాగంగా వివిధ రకాల నాణ్యమైన విత్తనాలను గంగారం మండలంలోని కోడిసెలమిట్ట, పందెం గ్రామాలకు చెందిన రైతులకు అందజేయడం జరిగింది. మంగళవారం గంగారం మండలంలోని కొడుసెల మిట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరి, జొన్న, కంది, విత్తనాలను రైతులకు అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గంగారం మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి వేణు యాదవ్ మాట్లాడుతూ.ప్రభుత్వం సరఫరా చేసిన ఈ నాణ్యమైన విత్తనాలను పండించి రైతులు మార్కెట్‌లో అమ్మకుండా ఇతర రైతులకు సరఫరా చేసుకోవాలి అనిసూచించారు,ఈకార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మ ఆలయ నిర్మాణానికి అంకురార్పణ



**భూపాలపల్లి , జూన్ 4 (జనంసాక్షి):** భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణానికి బుధవారం అంకురార్పణ చేశారు. పంబాల పూజారి రౌతు కిషోర్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ఎస్సీ కాలనీ సమీపంలో పాత స్థలాన్ని మరో సారి గుర్తించి, పసుపు కుంకుమ సమర్పించి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.ఆలయ నిర్మాణానికి ఇదే గ్రామానికి చెందిన బైరెడ్డి వెంకట్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డిలు దాతలుగా ముందుకు రావడం జరిగింద న్నారు. ఇందులో భాగంగా నేడు స్థలాన్ని గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈనెల 11న ఉదయం 7 గంటలకు ఆలయ నిర్మాణానికి ముగ్గు పోయడం జరుగుతుందని కావున గ్రామ మహిళలు పసుపు కుంకుమ కొబ్బరి కాయలతో అధిక సంఖ్యలో హాజరై పూజలో పాల్గొని విజయవంత చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెరుమాండ్ల రాజేశ్వర్, గట్టు మహేందర్, బిరుదు రాములు, వడ్లకొండ నాగరాజు, ఎర్రం సతీష్ కుమార్, పెరుమాండ్ల నవీన్,కన్నూరి కుమార స్వామి,కత్తి తిరుపతి, ముక్కెర రాజు, పైతరి సదయ్య, గాజుల వెంకటస్వామి, సుంకరి ప్రమోద్, గట్టు రమేష్, తోడేటి విజేందర్, కసుబోజుల రమేష్, పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం




**బెల్లంపల్లి, జూన్ 4, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్నిదానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంబించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, నేడు 342వ సారి జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలు, పేరు తెలపడానికి ఇష్టపడని గుప్త దాతల సహకారంతో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి ఉపాధ్యక్షుడు కందుల రాజన్న, సహాయ కార్యదర్శి ఆడే సురేందర్, కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్, పాతకాల కుమార్, నిచ్చకోల సాయి ఈశ్వర్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతితోనే భూ సమస్యల పరిష్కారం



**పాలకుర్తి, జూన్ 04(జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేసున్న భూభారతితోనే భూసమస్యలు పరిష్కారమవుతాయని స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో డీ.ఎస్, వెం కన్న అన్నారు. మండలంలోని విస్నూరు, చీమలబాయి తండా, హరిజన కాలనీ, తిర్మలగిరి గ్రామాల్లో రెండో రోజు బుధవారం భూభారతి గ్రామ సభలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సభల్లో భూభారతి చట్టం ద్వారనే సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఇక నుంచి రైతులకు ఎలాంటి భూసమస్యలు ఉండవని అన్నారు. రెవెన్యూ గ్రామమైన విస్నూరులో మొత్తం 108 మంది రైతులు దరఖాస్తు చేసుకోగా, తిర్మలగిరిలో 38 మంది రైతులు దరఖాస్తు చేశారని తెలిపారు. సమావేశాల్లో తహసీల్దార్ నాగేశ్వరాచారి, నాయబ్ తహసీల్దార్ వేణు గోపాల్రెడ్డి, ఆర్ ఐ రాకేష్, ఉన్నారు.

## రేగొండ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రవీందర్ రెడ్డి



**రేగొండ, జూన్ 06(జనంసాక్షి):** రేగొండ టౌన్ అధ్యక్షులుగా ఏనుగు రవీందర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నర్సయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ భూపాల పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు ఆదేశాల మేరకు రవీందర్ రెడ్డి నీ ఏకగ్రీవంగా నియమించినట్టు తెలిపారు.నిబద్ధత కలిగిన కార్యకర్తగా మండల కేంద్రంలో అహర్నిశలు పార్టీ కోసం పని చేస్తూ గుర్తింపు కలిగిన ఒదున రేగొండ టౌన్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. రేగొండ టౌన్ అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా మండల నాయకులకు రవీందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.తన పై నమ్మకంతో టౌన్ అధ్యక్ష పదవి ఇచ్చినందుకు పార్టీ కార్యక్రమాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెలుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## సమస్యల పరిష్కారానికే భూ భారతి

- తహశీల్దార్ రాజేష్




**భీమదేవరపల్లి జూన్ 04(జనంసాక్షి) :** భూ సమస్యల పరిష్కారానికై రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సును భీమదేవరపల్లి మండలంలోని కొప్పూర్ గ్రామంలోని స్కూల్లో బుధవారం రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సును నిర్వహించారు.వివిధ భూ సమస్యల పై ప్రజలు పెద్ద సంఖ్యలో పాలొ న్నారు.తహశీల్దార్ రాజేష్ అధ్యక్షుతన నిర్వహి ంచిన ఈ సదస్సులో భూ సమస్యలకు సంబంధించిన పట్టాదారు పేరు సవరణ ,సాదబైనామ,కొనుగోలు చేసిన,వారసత్వంగా పట్టా మార్పిడి,చేయుటకు 93 దరఖాస్తులు వచ్చినట్లు తాసిల్దార్ తెలిపారు.ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ గ్రామాలలో ఉండే భూ సమస్యలు రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి ందన్నారు.త్వరితగతిన పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ కట్టుబడి ఉంద న్నారు.భూ సమస్యల పరిష్కారానికి తమ గ్రామం వద్దకు రెవెన్యూ అధి కారులు వచ్చిరని గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.నేడు గట్లన ర్సింగాపూర్ గ్రామంలోని హైస్కూల్లో నిర్వహించను న్నట్లు రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నయాబ్ తహశీల్దార్ సూర్య,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బి.శ్రీధర్, ఎన్.రాజు,ధరణి ఆపరేటర్ ఎం. సాయిరాం,సర్వేర్ కే.వినయభాస్కర్,చిమన్,జూనియర్ అసిస్టెంట్ లు జి.అనిల్,తిరుపతి, సతీష్,సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం

- విడుతలవారీగా అర్హులందరికీ ఇండ్లను కేటాయిస్తాం
- వివిధ పార్టీ నాయకులు కాంగ్రెస్ సంక్షేమ పథకాల విషయాల్లో చిల్లర రాజకీయాలు మానుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి

**మంగపేట జూన్ 04 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా అహర్నిశలు ప్రజాప్రతినిధులు అధికార యంత్రం అంత కలిసి పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టి ఒక్కక్క పథకాలను ప్రజలకు అందజేస్తూ ఇచ్చిన మారడం నెరవేర్చే దిశగా అడుగులు వేయడం జరుగుతుందని అలాంటి సందర్భాల్లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు చిల్లర రాజకీయాలు చేయడం సమంజసం కాదని వారన్నారు. అలాగే ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఎవరు కూడా ఎటువంటి అపోహాలు చెందద్దని వారన్నారు. అర్హులకు ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా విడుదలవారీగా ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. అలాగే ఃమండల వ్యాప్తంగా నేటి వరకు సుమారు 583 ఇండ్లను అర్హులుగా కేటాయించి ఇండ్ల పత్రాలను అందించడం జరిగిందని అలాగే అర్హులైన వారందరికీ త్వరలోనే ఇండ్ల పత్రాలను ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు.



# ఆలయ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి





- అధికారులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలు

**రేగొండ,జూన్ 04( జనంసాక్షి):** కోరిన వారి కొంగు బంగారం కొడవటంచ శ్రీ లక్ష్మీనరసి ంహ స్వామి.నిష్టతో నమ్మి కొలిచిన భక్తుల కష్టాలు తీర్చే ఆరాధ్య దైవం.భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో కొలువు దీరిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన నాణ్యతతో పూర్తి చేయాలని వివిధ శాఖల అధికారులకు భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశించారు.బుధవారం ఉదయం కొడవటంచ లక్ష్మీనంసింలహస్వామి వారి ఆలయ అతిథి గృహంలో ఎమ్మెల్యే జీఎస్సార్ ఆలయ కమిటీ చైర్మన్, దేవాదాయ శాఖ, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, రూరల్ వాటర్ సప్లై అధికారులు, గుత్తేదార్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. గణపురం మండలం బుద్దారం నుండి రేగొండ మండల ంలోని కొడవటంచ వరకు జరుగుతున్న రెండు వరుసల రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భాగిర్దిపేట స్టేజీ, రేగొండ పోలీస్ స్టేషన్, లింగాల క్రాస్ వద్ద జరుగుతున్న ఆర్చి పనులను సైతం వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఆలయ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ పనులు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై చర్చిం చారు.అన్ని అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కొడ వటంచ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంకు ఆహ్వానించనున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు.అంతకుముందు ఎమ్మెల్యే బాలాలయంలో ప్రత్యేక పూజలు చేసి,గర్భగుడి వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి యస్. మహేష్, ఆలయ చైర్మన్ ముల్కనూరి బిక్షపతి, ఎన్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

**బెల్లంపల్లి, జూన్ 4, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంబించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, నేడు 342వ సారి జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలు, పేరు తెలపడానికి ఇష్ట పడని గుప్త దాతల సహకారంతో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సు మారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయ వంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి ఉపాధ్యక్షుడు కందుల రాజన్న, సహాయ కార్యదర్శి ఆడే సురేందర్, కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్, పాతకాల కుమార్, నిచ్చకోల సాయి ఈశ్వర్, సాయికృష్ణ పాల్గొన్నారు.



## బావిలో దూకి యూవతి ఆత్మహత్య




**మహబూబాబాద్ ప్రతినిధి, జూన్ 4 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గన్యా చక్రుతండా గ్రామంలోని తేజ్య తండాలో గుగులోత్ స్రవంతి తండ్రి ఈరు వయస్సు (16) సంవత్సరాలు బుధవారం ఉదయం తమ వ్యవసాయ భూమి వద్ద ఉన్న బావిలో దూకి ఆత్మహత్యాయత్నం చేసుకుంది కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గూడూరు ఎస్ఐ గిరిదర్ రెడ్డి తెలిపారు.

# పర్యావరణం ఆ గూడెం సొంతం

- చుట్టూ కొండల మధ్య నివాసాలు
- ఆకట్టుకుంటున్న కోసాయి అడవి అందాలు



**ఆదిలాబాద్ ప్రతినిధి(జనంసాక్షి):** చుట్టూ ఎత్తయిన కొండల నడుమ లోయలో ఓ చిన్నపాటి ఆదివాసీ గూడెం ఎటువంటి కాలుష్యంలేకుండా ఉంటున్న గూడెం పచ్చని పర్యావరణ అటవీ అందాలను చూసి అందరూ ఫిదా అవుతున్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జనంసాక్షి అందిస్తున్న ప్రత్యేక కథనం.ఆ గూడెం చుట్టూ దట్టమైన అడవులు కప్పబడి ఎత్తయిన కొండల నడుమ లోయలో చిన్న చిన్న నివాసాలు కలిగి ఉండి ప్రకృతి అందాలతో జిల్లాలో ప్రకృతి ప్రేమికుల మనసును ఆకట్టుకుంటుంది. ఆగూడెం పేరే కోసాయి ఆదివాసీ గూడెం. అందులో అందరూ ఆదివాసీ గిరిజనులే వ్యవసాయ పనులే వారి జీవనాధారం. గూడెం చుట్టూ ఎటూ చూసిన అడవులు పచ్చని చెట్లు వాగులు, వంకలతో నిండి పర్యావరణం నిత్యం ఆహ్లాదకరంగా కనిపిస్తుంది.ఆ అడవు ల్లో అనేక రకాల పక్షి జాతులకు ఆ ప్రాంతం స్వర్గదామంగా మారింది. జిల్లా కేంద్రం నుంచి ఈ గూడెం 25 కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. గూడెం శివారులో కొద్ది దూరంలో మహారాష్ట్ర బార్డర్ ఉంటుంది. ఆ ప్రాంతంలో విస్తరించి ఉన్న దట్టమైన అడవులు కోసాయి శివారులో ఉన్న అడవుల వరకు వ్యాపించి ఉండడంతో ఆ ప్రాంతం ఎపుడు చూసిన ఆకుపచ్చదనంతో నిండి ఉంటుంది. అప్పుడప్పుడు మహారాష్ట్ర సరిహద్దు అడవుల నుండి వివిధ రకాల వన్యప్రాణులు తెలంగాణ అడవుల్లో సంచరిస్తూ ఉంటాయి. ఆ అడవుల్లో ఎన్నో ఔషధగుణాలు కలిగిన చెట్లు వ్యాపించి ఉన్నాయి. నిత్యం పక్షుల కిల కిల రావాలతో ఆ ప్రాంతం విరాజిల్లుతుంది. అక్కడి పర్యావరణ అందాలనుచూడడానికి జిల్లా నుంచే కాకుండా పక్కనే ఉన్న మహారాష్ట్రా నుంచి పెద్ద ఎత్తున ప్రక్రుతి ప్రేమికులుఇక్కడికి వచ్చి సేద తీరుతుంటారు. ప్రకృతి అందాలను తమ కెమెరాలో బందిస్తుంటారు. ముఖ్యంగా జూన్ మాసం నుంచి డిసెంబర్ మాసం



వరకు ఆ ప్రాంత పర్యావరణం మరో అరుకు లోయను తలపిస్తుంది.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- తెలంగాణా కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి



**ఆదిలాబాద్ ప్రతినిధి(జనంసాక్షి):** అర్హులైన వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందని తెలంగాణ కిసాన్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డిఅన్నారు. బుదవారం మావల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఎంపిడివో శంకర్ గారు భూమిపూజ చేసి పనులను ప్రారంభించడం జరిగిందింది. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఎంబడి గంగాభవాని కి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ AE సౌమ్య , మావల దుర్గయ్య, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోరం చు శ్రీకాంత్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో సొంతింటి కల సాకారం అవుతున్న నేపథ్యంలో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలన్నింటిని నేరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని అన్నారు. లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకొని ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ పథకం ద్వారా ప్రభుత్వం పేదలకు గృహ నిర్మాణంలో చేయూత అందించడాన్ని నాయకులు అభినందించారు. ఆయన వెంటమావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, కో ఆప్షన్ మెంబర్ రహీం ఖాన్ ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ దొగ్గలి ప్రమీల, రోడ్డ నారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేండ్ల రాజన్న, వేరే నడిపి గంగారెడ్డి, సుంకరి నవీన్ ప్రమోద్ పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర :వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**భీమదేవరపల్లి జూన్ 4,(జనంసాక్షి):** డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర వాల్ పోస్టర్ ను ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బుధవారం వాల్ పోస్టర్ ను ఆస్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో విచ్చలవిడిగా డ్రగ్స్ మద్యానికి బెల్ట్ షాపులకు, గుట్కలకు, అంబార్, బానిసలై విద్యార్థుల జీవితాలు నాశనం చేసుకుంటున్నారు అంతేకాకుండా లోన్ ఆఫ్స,బెట్టింగ్, ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ మద్యం మత్తులు విద్యార్థులు వారి యొక్క జీవితాలను నాశనం చేసుకుంటున్నారని కాబట్టి ఈ డ్రగ్స్ నిర్మల పోరి యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఈ పోరి యాత్ర కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మం రెడ్డి జేఏసీ కోఆర్డినేటర్ ద్యగల సారయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, ఎల్కతుర్తి మండల ఏపీఎం రవీందర్, జేఏసీ నాయకురాలు కోడూరి శ్రీదేవి,జేఏసీ ఇన్చార్జి వేముల జగదీష్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంళ్ల మంజూరు పత్రాల పంపిణీ



**భీమదేవరపల్లి జూన్04(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరుపేదలకు ఇందిరమ్మ ఇంళ్ల మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమం భీమదేవరపల్లి మండలం ములకనూరులో శ్రీ సాయి గార్డెన్‌లో బుధవారం ఇందిరమ్మ ఇంళ్ల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఎన్. వీరేశం ఆధ్యక్షతన ఇందిరమ్మ ఇంళ్ల లబ్ధిదారులకు మంజూరైన మండలంలోని వివిధ గ్రామాల గ్రామాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు 338 ఇంళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వీరేశం మాట్లాడుతూ ప్రతి ఒక్క లబ్దిదారునికి దశలవారీగా 5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని,ప్రభుత్వం చూపిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజేష్,ప్రత్యేక అధికారి శ్రీనివాస్,ఎంఈఓ సునీత రాణి,ఎంపీవో నాగరాజు, హౌసింగ్ ఏఈ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య, కొత్తకొండ దేవస్థానం చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, మండల యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్,కాంగ్రెస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ కొలుగూరి రాజు,ఆదరి రవీందర్, పోగుల శ్రీకాంత్, స్థానిక కార్యదర్శి పూర్ణచందర్, వివిధ గ్రామాల కార్యదర్శులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

- బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ



**బెల్లంపల్లి, జూన్ 4, (జనంసాక్షి):** భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ అన్నారు. బుధవారం ఆయన బెల్లంపల్లి మండలం బట్వాన్ పల్లి, నెన్నెల మండలం ఆవడం గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్న తీరు తెన్నులను పరిశీలించారు. రైతుల భూ సమస్యలు ఎలాంటివి ఉన్నా దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఆర్డీఓ హరికృష్ణ మాట్లాడుతూ రైతుల వద్దకే రెవెన్యూ అధికారులు వస్తున్నారని, భూ సంబంధిత సమస్యలు ఎలాంటివి ఉన్నా రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. రైతుల దరఖాస్తుల వివరాలను ఉన్నతధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది రైతులు ఉన్నారు.

## టీ డబ్ల్యూ జే ఎఫ్ సన్నాహక కమిటీ ఎన్నిక

- పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య



**జనగామ బ్యూరో, జూన్04(జనంసాక్షి):** జర్నలిస్ట్ ల సమస్యలపై ముందుండి పోరాడే ఏకైక సంఘం టీ డబ్ల్యూ జే ఎఫ్(తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్) అని రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య అన్నారు. బుధవారం జనగామ పట్టణంలోని పూసల భవన్ వేడుకల మందిరంలో నిర్వహించిన సమావేశంలో మామిడి సోమయ్య మాట్లాడుతూ టీ డబ్ల్యూ జే ఎఫ్ జనగామ జిల్లాలో సన్నాహక కమిటీని ఏర్పాటు చేశామని, గతంలో ఉన్న కమిటీ రద్దు చేయడం జరిగిందని తెలిపారు.ఈసన్నాహక కమిటీలో నీల నరేష్ బాబు(మెట్రో),గూడూరు లెనిన్(ప్రజాజ్యోతి),చింతకింద కృష్ణమూర్తి(వరంగల్ వాయిస్),బొడ్డు రంజిత్(జనంసాక్షి),గూడూరు కరుణాకర్(తెలంగాణముచ్చట్లు),కందుల నర్సింగరావు(జనం),వేముల నర్సింగం(జ్యోతి),కుచన సు ప్రీం(టీఛానెల్),గోవర్ధన్(దిశ) ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా సన్నాహక కమిటీ సబ్యులు నీల నరేష్ బాబు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సమస్యలపై ఎల్లప్పుడూ పోరాడుతానని తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్ గౌడ్,బండి విజయ్ కుమార్,జిల్లా నాయకులు పర్శరాములు,నవీన్‌చారి,భాస్కర్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కు రాజీనామా కాంగ్రెస్ లో చేరిక

కండువాలు కప్పి ఆహ్వానించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి



**చెన్నారావుపేట, జూన్ 4 (జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ విద్యాకమిటీ చైర్మన్ వేములపెల్లి కుమారస్వామి, వేములపెల్లి శివకృష్ణ, ముదిగొండ రాజులు కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలకు ప్రజా పాలనకు ఆకర్షతులై బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య, మాజీ ఉపసర్పంచ్ తప్పెటస్వామి,పండుగరాజు,చేలగోలరాజు, పాల్గొన్నారు

## భూభారతి సదస్సుల్లో 207 దరఖాస్తుల స్వీకరణ




మహదేవపూర్ జూన్ (జనసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వివిధ రకాల భూ సమస్యలను పరిష్కరించేందుకు రైతుల నుండి వచ్చినదరఖాస్తును స్వీకరించినట్లు డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ తెలిపారు. మహదేవపూర్ మండలంలోని నాలుగు గ్రామాలో భూభారతి రెవెన్యూ సదస్సునిర్వహించారు. బుధవారం నిర్వహించిన రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులు బెగూలుర్ గ్రామ రైతుల నుండి వచ్చిన దరఖాస్తులు 109 ముక్తిపల్లి 58. మద్దుల్లపల్లి30 బల్జాపూర్ 10. భూభారతి రెవెన్యూ సదస్సులో మొత్తము 207 దరఖాస్తులు వచ్చినట్లు డిప్యూటీ తాసిల్దార్ తెలిపారు.

### మూడు నెలలు గడుస్తున్న కనిపించని

## పారిశుద్ధ కార్మికుల వేతనాలు



**జైనథ్ జూన్ 4 (జనంసాక్షి ):** జైనథ్ మండలంలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల వేతనాలు మూడు నెలలు గడుస్తున్న ఇంకనూ వేతనాలు పడడం లేదు కూలీ నాలి చేసి పనిచేస్తున్న కార్మికుల సమస్యల గురించి పై అధికారులకు చెప్పిన అక్కడ నుండే పడడం లేదని చెబుతున్నారు ఇక ఇట్లాంటి సమస్య ఎన్ని సంవత్సరాలు గడుస్తున్న ఎక్కడ గొంగళి అక్కడనే ఉంది పనికి మాత్రం రోజు వెళ్లి పని చేసి రావాలి వేతనాలు మాత్రం రాక ఇంటికాడ కుటుంబ పోషణ గడవడం చాలా ఇబ్బందికరంగా ఉంది అని జైనథ్ మండలంలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల మండల అధ్యక్షులు ఆడేల్లు ఉపాధ్యక్షులు దశరథ్ తదితరులు పారిశుద్ధ కార్మికులు తమ సమస్యను ప్రభుత్వం పై అధికారులు స్పందించి సమయానికి వేతనాలు వచ్చేటట్లు చేయాలని వారు వేడుకున్నారు.

### భూ సమస్యల పరిష్కారానికే

## రెవెన్యూ సదస్సులు

- బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ




**బెల్లంపల్లి, జూన్ 4, (జనంసాక్షి) :** భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ అన్నారు. బుధవారం ఆయన బెల్లంపల్లి మండలం బట్వాన్ పల్లి, నెన్నెల మండలం ఆవడం గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్న తీరు తెన్నులను పరిశీలించారు. రైతుల భూ సమస్యలు ఎలాంటివి ఉన్నా దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఆర్డీఓ హరికృష్ణ మాట్లాడుతూ రైతుల వద్దకే రెవెన్యూ అధికారులు వస్తున్నారని, భూ సంబంధిత సమస్యలు ఎలాంటివి ఉన్నా రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. రైతుల దరఖాస్తుల వివరాలను ఉన్నతధికారులతో చర్చించి సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తామని తెలిపారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది రైతులు ఉన్నారు.

## కేవీకే మామునూరు ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్





**వరంగల్ ఎంజీఎం,జూన్ 4(జనంసాక్షి):** వ్యవసాయ మంత్రిత్వ శాఖ మరియు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం కేవీకే మామునూరు వారు గావిచెర్ల గ్రామంలో ఈరోజు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ తమ్మి రాజు, జాతీయ వ్యవసాయ పరిశోధన మరియు యాజమాన్య సంస్థ పశు వైద్య ప్రధాన శాస్త్రవేత్త మాట్లాడుతూ పాడి పరిశ్రమను ఒక వాణిజ్య పరిశ్రమగా చేపట్టాలని సూచించారు. పాడి పరిశ్రమ నుంచి లాభాలు పొందాలంటే మన వాతావరణానికి అనుకూలంగా ఉన్నటువంటి పశువులను ఎంపిక చేసుకోవాలి పశువులను ఎంపిక చేసుకునేటప్పుడు పశువులు రెండవ ఈతలో ఉండాలని సూచించారు. పాడి పరిశ్రమ నుంచి లాభాలు పొందాలంటే పెట్టుబడిని తగ్గించుకోవాలి దానికి రైతులందరూ ముఖ్యంగా ఈ పశుగ్రాసాలను సాగు చేసుకోవాల్సినటు వంటి ఆవశ్యకత ఎంతైనా ఉంది పశుగ్రాసాలలో ముఖ్యంగా మనకు బహు వర్షిక పశుగ్రాసలైనటు వంటి హైబ్రిడ్ నేపియర్ రకాలైనటువంటి సూపర్ నేపియర్ కానీ ఏపీ బీఎన్ వన్ లాంటివి సాగు చేసుకోవాలి. అదే విధంగా ఏక వార్షికాలలో జొన్న రకాలకు చెందినటు వంటి ఎస్ ఎస్ జి 59-3, పలు కోతలు వచ్చే సి ఎస్ వి 33 ఎం ఎఫ్ సాగు చేయాలి, అదేవిధంగా తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం రూపొందించిన ఖనిజ లవణ మిశ్రమం రోజుకు 50 నుండి 100 గ్రాములు వాడాలి. దీని వల్ల పశువులు తొందరగా ఎదకు వచ్చి , చూడి కడతాయి. అప్పుడే పుట్టిన దూడలకు జున్నుపాలు మొదటి ఐదు రోజులు తాగించాలి మరియు ఆరు నెలల వరకు నెలకు ఒక్కసారి అంతర పరాన్న జీవుల నిర్మూలనకు మందులు వాడాలి. ఈనిన తరువాత 90 రోజుల తరువాత కట్టించాల్సి ఉంటుంది అని సూచించారు. డాక్టర్ ఇండోరియా క్రీడా ప్రధాన శాస్త్రవేత్త సస్య రక్షణ వారు మాట్లాడుతూ వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం గురించి చర్చించి వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. రైతులు ఒకే పంట బదులుగా వివిధ రకాల పంటలను సాగు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవాలి, వరి, మొక్కజొన్న పత్తితో పాటుగా వివిధ రకాల నూనె గింజల పంటలు ఆముదం, నువ్వులు, కుసుమ) మరియు పప్పు దినుసులను సాగు చేసుకోవాలి. మండల అగ్రికల్చర్ విస్తరణ అధికారి సాగర్ గారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు పాటించవలసిన యాజమాన్య పద్ధతులు గురించి తెలియజేయడం జరిగింది. కార్యక్రమం చివరలో రైతుల యొక్క సమస్యలకు శాస్త్రవేత్తల బృందం సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు శాస్త్రవేత్తలు డా. ఏం. ప్రభాకర్, డా. ఎవిమ్ సుబ్బారాయ్, డా. ఎకె. శంకర్, డా. కె ఎస్ రెడ్డి వెటర్నరీ డాక్టర్ రాజేష్ రెడ్డి, ఎఈఓ సాగర్, కుమార స్వామి, సురేష్, బిక్షపతి మరియు పశు వైద్య డాక్టర్ పాల్గొనడం జరిగినది.

## విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం

- బంగారం తాకట్టు పెట్టి పిల్లల ఫీజులు కడుతున్నారు
- బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ రూరల్,జూన్ 4(జనంసాక్షి) :** రాష్ట్రంలో విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుకుంటుందని బిజెఎల్పి నేత,నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు కళాశాలలు మూతపడుతున్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయరా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.రియంబర్స్మెంట్ రాక విద్యార్థులను కళాశాలల యజమాన్యాలు ఇబ్బంది పెడుతున్నాయని బంగారం తాకట్టు పెట్టి తల్లిదండ్రులు పిల్లల ఫీజులు కడుతున్నారని ఆయన అన్నారు.గతంలో 10 శాతం ఉన్న బి టాక్స్ 20 శాతానికి పెరిగిందని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆయన అన్నారు.పంట సాగు పెట్టుబడి సాయం కోసం రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పుల పాలవుతున్నారని ఆయన అన్నారు.రైతు భరోసా నిధులు ఇంకా పెండింగ్లోనూ ఉన్నాయని,సర్పంచుల పదవీకాలం ముగిసి 16 నెలలు దాటిన వాటి పనులకు సంబంధించిన బిల్లులు రాక మాజీ సర్పంచులు ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు.16 నెల లుగా మండలాలలో,జిల్లా పరిషత్తుల్లో 11 నెల లుగా, మున్సిపాలిటీల్లో నాలుగు నెలలుగా పాలకవర్గాలు లేకపోవడంతో స్థానిక సమస్యలు పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన రూ, రూ,10,000 కోట్ల బకాయిలను విడుదల చేయడంపై క్యాబినెట్ నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశా రు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పట్టణ,గ్రామీణ ప్రాంతాల వారిగా లబ్ధిదారుల ఎంపికకు గైడ్లైన్స్ ఖరారు చేయాలని అన్నారు.చేయూత పెన్షన్ మొత్తాన్ని పెంచడంపై కూడా క్యాబినెట్ నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు ఏటా రూ,12 వేలు ఇస్తామన్న ఆత్మీయ భరోసా స్కీం కింద లబ్ధిదారులు ఎంపిక ఏమైందని ప్రశ్నిం చారు.రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటం చేసి ప్రభుత్వాన్ని ఎండగడతామని ఆయన అన్నారు.

## నేటి నుండి బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలు షురూ

- నేటి నుండి ప్రారంభమై ఈనెల 09వ తేదీతో ముగింపు



మంగపేట జూన్ 04(జనంసాక్షి) : మండలంలోని చెరుపల్లి కొత్తపేట గ్రామాలలో నేటి నుండి నాభిశీల బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలు ప్రారంభమై ఈనెల 09వ తేదీతో బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలు ముగుస్తాయి అని గ్రామపెద్దలు తెలిపారు. ఈ యొక్క నాభిశీల బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాలను సిద్ధాంతులు చిట్టోజు రామాచారి (ప్రతిష్టాచార్యుల) గాదె నరేష్ లచే పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది అని నాభిశీల బొడ్రాయి గ్రామ కమిటి సభ్యులు తెలిపారు. నేడు గురువారం రోజున మంగళవాయిద్యములతో మామిడి తోరణాలు కట్టుట అలాగే గ్రామశక్తి బందనం వేయుట ఉంటుది అని 6వ తేదీ శుక్రవారం నాడు హెూమాలు, విగ్రహాలకు జలాధివాసం నిర్వహించడం జరుగుతుందని అలాగే 7వ తేదీ శనివారం నాడు దంపతులచే హెూమాల పూజా కార్యక్రమాలు, సామూహిక అష్టలక్ష్మి కుంకుమ పూజ విగ్రహములకు గ్రామోత్సవం ఊరేగింపు దాన్యాధివాసం, శయాదివాసము జరుగుతుందని అలాగే 8వ తారీకు ఆదివారం రోజున ఉ.గం.08-36 ని.లకు శ్రీ నాభిశిల - బొడ్రాయి, భూలక్ష్మి మాలక్ష్మి సహిత ముత్యాలమ్మ, మైసమ్మ, గంగాలమ్మ, నాగులమ్మ, ఎర్రమ్మ, శ్రీ అభయాంజనేయ స్వామి గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం,స్థిర యంత్ర విగ్రహ ప్రతిష్ఠ, అన్నవాస కార్యక్రమము, రాత్రి బలహరణ కార్యక్రమం జరుగుతుందని అలాగే 09 వ తారీకు సోమవారం రోజున బోనాలు అమ్మవారికి సమర్పించడం జరుగుతుందని వారు తెలిపారు.

# బిజెపి మండల నూతన కమిటీ ఎన్నిక




**చిట్యాల జూన్ 4 ( జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిషిదర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండల బిజెపి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా మాచర్ల రఘు,నల్ల శ్రీనివాస్ రెడ్డి, సుదగాని శ్రీనివాస్ ,చింతల రాజేందర్ ,ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్, రావుల రాకేష్ ,కార్యదర్శులు కుసుంబసుందర్, చిన్నవేణి సంపత్, అనుప మహేష్, వల్లాల నిరోషా, కోశాధికారి పెరుమాండ్ల అనుష ,మండల కార్య వర్గసభ్యులు గాజా నరేష్, ఉమ్మనవేణి రాజేష్ ,బుర్ర తిరుపతి, గుగులోతు వెంకన్న, గజనాల రవీందర్, ఓదెల శ్రీహరి ,బావు బుగులయ్య, రాకేం రాజేందర్, మల్లవేని రమేష్ ,సదా సదానందం, మార్తా అశోక్, గుర్రపు రవీందర్, బుర్ర సాంబయ్య ,పంచిక స్రవంతి, రాయిని మమత ,మైదం శ్రావ్య, జరుపుల కరుణ, గుగులోతు విజేందర్, లావుడియా రాజు, శ్యామల వెంకటేశ్వర్లు, కొడిమాల సారంగపాణి ,పాలకుర్తి బిక్షపతి ,మహేందర్ ,కింసారపు సంధ్యారాణి, తుమ్మల రాజు, లకవత్ నరేష్, నీలం శ్యాంసుందర్, చాడా సమ్మిరెడ్డి, జంగా మధుకర్, యాదన్ల గట్టయ్య, లను

ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిజెపి మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు.

# పెద్దమ్మ తల్లి దేవాలయ విగ్రహాలకు లక్ష సహాయం చేసిన మిట్టపల్లి సతీష్

**శాయంపేట, జూన్ 4 (జనం సాక్షి) :**



మండలంలోని సాధనపల్లి గ్రామంలో ముదిరాజులు తమ ఆరాధ్యదైవం పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి పూనుకున్నారు. ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మిట్టపల్లి సతీష్ యువతకు ఎంతో ఆదర్శంగా నిలిచి, దేవాలయంలో ప్రతిష్టించే పెద్దమ్మతల్లి, పోతురాజుల విగ్రహాల కోసం రూ. లక్ష రూపాయలు అందజేశారు. ఈ మేరకు మంగళవారం రాత్రి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చిందం రవి, గ్రామస్తుల ఆధ్వర్యంలో సతీష్ విగ్రహాలను కొనుగోలు చేసి, గ్రామంలో ఊరేగింపు చేశారు. జూన్ 6న విగ్రహాల ప్రాణప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నారు. తన వయసుకు మించి గ్రామంకోసం పాటు పడుతున్న సతీష్ ను బుచ్చిరెడ్డి, చిందం రవి, గ్రామస్తులు హృదయపూర్వకంగా అభినందించి, పెద్దమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

# భూభారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం

### చెన్నారావుపేట తహసిల్దార్ ఫణికుమార్



**చెన్నారావుపేట, జూన్ 4 (జనం సాక్షి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని చెన్నారావుపేట తహసిల్దార్ ఫణికుమార్ అన్నారు. బుధవారం మండలంలోని చెన్నారావుపేట, జల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించడానికి భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్నవారు దరఖాస్తు చేసుకున్నట్లయితే పరిశీలించి భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని సూచించారు. ఈ అవకాశాన్ని గ్రామాల్లోని ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రజిని, గిర్ధావర్లు మహమ్మద్ రషీద్, మమత, జూనియర్ అసిస్టెంట్లు మహమ్మద్ అంజద్ ఖాన్, శ్రావణ్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి శాయంపేట మండల కమిటీ ఎన్నిక



**శాయంపేట, జూన్ 4 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో బిజెపి మండల కమిటీని మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ప్రకటించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా పోల్ మహేందర్, రేణుకుంట్ల చిరంజీవి, కోమటి రాజశేఖర్, లావుడియా జ్యోతి, మండల ప్రధాన కార్యదర్శులుగా మామిడి విజయ్, భూతం తిరుపతి, కార్యదర్శులుగా మేకల సుమన్, కొంగర భారతి, వంగరి శివశంకర్, జున్నుతుల జీవన్ రెడ్డి, కోశాధికారిగా కుక్కల మహేష్ పేర్లను ప్రకటించడం జరిగింది .ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు భారతీయ జనతా పార్టీ యొక్క భావజాలాన్ని మండలంలో విస్తరింప చేస్తారని , రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ గెలుపు కొరకు కృషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు తదితరులు పాల్గొన్నారు.



# వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి మధుసూదన్

**టేకుమట్ల జూన్ 04 జనంసాక్షి :** టేకుమట్ల మండలంలోని వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ మధుసూదన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో కొత్తగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాలు టేకుమట్ల , వెలిశాల, గరిమెళ్ళ పెల్లి, ఉపకేంద్రాలను త్వరలో ప్రారంభించడం కొరకై వసతులు సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు , అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలోని రిజిస్టర్లను తనిఖీ చేశారు ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది, వర్షాకాలం ప్రారంభమవుతున్నందున సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చూసుకోవాలని ఎప్పటికప్పుడు ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని హాస్పటల్ సిబ్బందికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక , హెల్త్ సూపర్వైజర్ విజయ , ఫార్మసిస్ట్ విద్యాసాగర్ . స్టాఫ్ నర్స్ చిత్ర , ఎల్ డి కంప్యూటర్ రమేష్. ఏఎన్ఎం సంగీత, మంజుల, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పిఎం అప్రెంటిస్ మేళాను సద్వినియోగం చేసుకోగలరు

### ఆర్ఐటిఐ ప్రిన్సిపాల్ జగన్మోహన్ రెడ్డి

**ఏటూరునాగారం, జూన్ 04(జనంసాక్షి) :** ప్రభుత్వ ఆర్ఐటిఐ ఏటూరున్నాగారం లో ఈనెల 9వ తేదీ నందు జరిగే పీఎం అప్రెంటిస్ మేలాను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్ ఐటిఐ ప్రిన్సిపాల్ జగన్మోహన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ పిఎం నామ్ కు హైదరాబాద్ నుండి వివిధ కంపెనీల ప్రతినిధులు విచ్చేయుచున్న సందర్భంగా ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు రెండు జిరాక్స్ కాపీలను తీసుకొని ఈనెల 09వ తారీకు సోమవారం ఉదయం 11 గంటలకు ఐటిఐ కళాశాల నందు హాజరు కాగలరని ప్రకటనలో తెలిపారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



**నల్లబెల్లి, జూన్ 04 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను మండల రైతుల సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ ముప్పు కృష్ణ అన్నారు. మండలంలోని గుండ్లపాడ్, రామతీర్థం గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ భూ సమస్యలు ఉన్న రైతులు గ్రామాలలో నిర్వహించే భూభారతి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. సాదా బైనామా, వారసత్వం, డిజిటల్ సంతకం పెండింగ్, లావని పట్టా, మిస్సింగ్ సర్వేనెంబర్, విస్తీర్ణ సవరణల గురించి గ్రామాలలో ఎక్కువ దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. గుండ్లపాడ్ గ్రామం నుండి 120 దరఖాస్తులు, రామతీర్థం గ్రామం నుండి 60 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కార్తీక్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అడవి ముత్తారం పోలీస్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన



**మహా ముత్తారం జూన్04 (జనం సాక్షి) :** మండల కేంద్రంలో పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. బుధవారం మీ ఫోన్ కు ఫోన్ చేసి ఓటిపి చెప్పు అని ఎవరైనా అడిగితే నిజాలు ఏంటో తెలుసుకోంది చెప్పవద్దని తెలిపారు. డబ్బులు విషయంలో జాగ్రత్త తీసుకోవాలని ఎక్కడో చోట సైబర్ నేరగాళ్ల వల్ల బ్యాంకులో ఉన్న డబ్బులను మోసం జరుగుతుందని మీరు తెలుసుకోవాలని తెలియజేశారు. చిన్నపిల్లలకు ఫోన్లు విచ్చి ఫోన్ కు వచ్చిన మెసేజ్లను వారు తెలిసి తెలవక క్లిక్ చేస్తే బ్యాంకులో ఉన్న డబ్బులు మోసం జరిగే అవకాశాలు ఉంటాయని తెలియజేశారు. ఇప్పుడు జరుగుతున్న టెక్నాలజీ ప్రకారం అందరూ ఎంతో అవగాహన పొంది ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ శాయంపేట గ్రామ కమిటీ



**శాయంపేట, జూన్ 4 (జనం సాక్షి) :** శాయంపేట మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ గ్రామ కమిటీ సభ్యులు బుధవారం సిఐ రంజిత్, ఎస్సై పరమేశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. గ్రామంలో శాంతిభద్రతలను ఎల్లవేళలా పరిరక్షించాలని గ్రామ అధ్యక్షుడు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాయంపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారెపల్లి రాజు(వరదరాజు), ప్రధాన కార్యదర్శి మామిడి సుదర్శన్ ,ఉపాధ్యక్షులు కోల శ్రీనివాస్, బాసాని చంద్రమౌళి ,కార్యదర్శులు బేర్సు సతీష్, బొల్లెపల్లి సదానందం, కోశాధికారి అల్లేశంకర్, ప్రచార కార్యదర్శి వలుపదాసు వెంకటరమణ, మారపల్లి రాజేందర్ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ఆరా

- **జాయింట్ సెక్రెటరీ కి వివరించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ములుగు ప్రతినిధి, జూన్ 04(జనంసాక్షి) :** బుదవారం ములుగు జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్ కు వెచ్చేసిన కేంద్ర మంత్రిత్వ శాఖ, ఐ అండ్ బి, జాయింట్ సెక్రటరీ ప్రీథుల్ కుమార్ కి జిల్లా కలెక్టర్ దివాకర టఎస్ మర్యాదపూర్వకంగా పూల మొక్కను అందించి సాదర స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ తన ఛాంబర్ లో జాయింట్ సెక్రటరీ తో కలసి జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర సంక్షేమ పథకాలు ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (పీ ఎం కే ఎస్ వై), జల్ జీవన్ మిషన్ (జే జే ఎం) స్కీమ్ గ్రౌండ్ ఇన్స్పెక్షన్ లో భాగంగా జాయింట్ సెక్రటరీ రెండు రోజుల పర్యటన కు వచ్చారని తెలిపారు.



జిల్లా లో నీటిపారుదల పాలెం వాగు ప్రాజెక్ట్, ఆర్ డబ్ల్యు ఎస్ విభాగం జిల్లా ఐఇసి కన్సల్టెంట్ ఐ హెచ్ హెచ్ ఎల్ లు, కమ్యూనిటీ మరుగుదొడ్లు, విభజన షెడ్లు, స్వచ్ భారత్ పథకం, ఆయిల్ పామ్ మరియు మిరప ప్రాసెసింగ్ యూనిట్లు జిల్లాలో అమలు అవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి కలెక్టర్ జాయింట్ సెక్రటరీకి వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్ డబ్లు ఎస్ ఎస్ ఈ మల్లేశం, వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, ఉద్యానవ శాఖ అధికారి సంజీవ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జైనథ్ పీహెచ్‌సీలో ముక్తుభారత్ అభియాన్ ప్రోగ్రాం

**జైనథ్ జనం సాక్షి జూన్ 4 :** జైనథ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ ముక్త భారత్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా టీబీ క్యాంపు నిర్వహించడం జరిగింది ఈ క్యాంపులో మొబైల్ ఎక్రే క్రింద 60 మందికి చెస్ట్ ఎక్రే తీయడం జరిగింది. డాక్టర్ సుమలత మేడం డిస్టిక్ టీవీ కంట్రోలర్ ఆఫీసర్ జైనథ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి క్యాంపు వివరాలను తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమలత డిస్టిక్ టివి కంట్రోలర్ ఆఫీసర్ తో పాటు నయనతా మెడికల్ ఆఫీసర్ ఎమ్మెల్ హెచ్ పి సూపర్వైజర్ ఏఎన్ఎమ్స్ ఆశా వర్కర్స్ జైనథ్ మండల టిబి పేషంట్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎంపీగా ఏడాది...

**కార్యకర్తల సంబరాలు...**



**బెల్లంపల్లి, జూన్ 4, (జనంసాక్షి) :** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఎంపీగా ఎన్నికై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం మాల మహానాడు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎంపీ వంశీకృష్ణ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సంబరాలు చేసుకున్నారు. ఎంపీగా ఎన్నికై ఏడాది పూర్తి చేసుకున్న గడ్డం వంశీకృష్ణకు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి చేశారు. ఈకార్యక్రమంలో మాల మహానాడు ఆఫ్ ఇండియా నాయకులు కాసర్ల యాదగిరి, సబ్బని రాజనర్సు, భూపెల్లి రాజేశ్వర్, తలసేటి శ్రీను పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక

ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరంలేదని,ఎవరైనా డబ్బులు అడిగితే నాకు చెప్పాలని వాళ్ళ పని నేను చూస్తానని చెప్పారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. నేను కాంగ్రెస్ పార్టీలో చేరి నప్పటినుండి అందరిని కలుపుకొని పోయే ప్రయత్నం చేస్తున్నానని, కాంగ్రెస్ నాయకులకే పెద్ద పీట వేస్తున్నా ని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో నేను ఎక్కడా కూడా జోక్యం చేసుకోలేదని, పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులకు, గ్రామ పార్టీ అధ్యక్షులకు,స్థానికనాయకులకే అప్పగించానని అన్నా రు. పార్టీలో కొత్త,పాత అనేదిలేదని ఎవరు పది మంది ని కదిలిస్తారో, ఎవరు పది ఓట్లు సంపాదిస్తారో వారే నాయకులు అవుతారని తెలిపారు. నాయకత్వం తీసుకొని ఇంట్లో పడుకుంటామంటే నడవదని స్పష్టం చేశారు.లక్ష్యం ఒక్కటేన ని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకో వాలి, పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం మాత్రమేనని వెల్లడించారు. ఈకార్యక్రమం లో అడిషన ల్ కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, ఆర్డివో, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఇతర అధికారులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పిఎంఎస్ఎస్‌వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి బలోపేతానికి కృషి

ఈడబ్ల్యూఐడిసి, టీజీఎంఐడిసి, ఇరిగేషన్ శాఖల ఈ ఈ లు ప్రసాద్ రవీందర్ సునీత, సంబంధిత శాఖల అధికారులు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

**రేషన్ షాప్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

రేషన్ షాపుల ద్వారా సకాలంలో వినియోగదారులకు రేషన్ బియ్యం ఇతర వస్తువులు పంపిణీ చేయాలని ఎప్పటికప్పుడు సంబంధిత రికార్డులను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ మండలంలోని ఏనుమాముల భూభారతి గ్రామసభలో పాల్గొని తిరిగి వెళుతున్న క్రమంలో వరంగల్ మండలంలోని బాలాజీ నగర్ లో చౌక ధరల దుకాణం వద్ద ఎక్కువ మంది గుమ్మిగూడి ఉనట్లు గమనించిన కలెక్టర్ వెంటనే తన వాహనాన్ని ఆపి బాలాజీనగర్ రేషన్ షాపు ను తనిఖీ చేశారు. ఎండాకాలం దృష్ట్యా వినియోగదారులకు ఇబ్బందులు కలుగకుండా వారి సౌకర్యార్థం ప్రతిరోజు 15 చొప్పున టోకెన్లు ముందుగానే అందజేసి క్రమ పద్ధతిలో బియ్యం, ఇతర వస్తువులు పంపిణీ చేయాలని డీలర్ ను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 3 నెలల బియ్యం ఒకేసారి అందిస్తున్న నేపథ్యంలో బయోమెట్రిక్ ద్వారానే రేషన్ పంపిణీ జరగాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినియోగదారులతో నేరుగా మాట్లాడుతూ రేషన్ సక్రమంగా అందుతున్నదా అని అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించారు. పేదవారికి కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని, పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తప్పవని రేషన్ డీలర్ ను హెచ్చరించారు. షాప్ కు సంబంధించిన స్టాక్ వివరాలు బోర్డులు, ఫ్లెక్సీల ద్వారా ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

## పేదింటి వివాహానికి పెద్దన్నలా కోడూరు శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట మే 4 ( జనం సాక్షి):** బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన చెక్క కల కనకయ్య కూతురు శిరీష శ్రీకాంత్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్లి కానుకగా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించి ఇంటికి పెద్దన్నల నిలిచాడు కోడూరు శివకుమార్ గౌడ్ .పేద కుటుంబాలకు ఎన్నింటికో ఆర్థిక సాయం అందించడమే పనిగా పెట్టుకున్న శివకుమార్ గౌడ్ ను గ్రామస్తులు అభినందించారు. వివాహానికి హాజరైన వారిలో కురాము కనకయ్య. యాట సత్తయ్య. చెవిటి శ్రీకాంత్.ఉప్పరి రఘుపతి. పసుల విట్టల్. ఖురాము రాములు. యాట శ్రీనివాస్. చిలుక నరసయ్య. పెరుమాండ్ల ఆనందం తదితరులు పాల్గొన్నారు

## సీసీ కెమెరాల కోసం పత్తిపాక గ్రామస్తులు 40 వేల ఆర్థిక సాయం




**శాయంపేట, జూన్ 4 (జనం సాక్షి) :** శాయంపేట పోలీసులు ప్రజల భద్రత విషయాన్ని దృష్టిలో ఉంచుకొని శాయంపేట సీఐ పి. రంజిత్ రావు మరియు ఎస్సై జె. పరమేశ్వర్ పత్తిపాక గ్రామంలో సిసి కెమెరాల పై అవగాహనా సదస్సును ఏర్పాటు చేసి, సీసీ కెమెరాల ఉపయోగం గురించి గ్రామస్థులకు వివరించి, సీసీ కెమెరాల అవసరాన్ని గురించి పత్తిపాక గ్రామస్థులతో మాట్లాడగ గ్రామస్థులు అవగాహన సదస్సును అర్థం చేసుకొని, గ్రామ భద్రత గురించి వారి గ్రామంలో 8 సీసీ కెమెరాలను పెట్టడానికి 40,000/- ఇచ్చి పోలీసులకి సహకరించినారని సిఐ రంజిత్ రావు, ఎస్సై పరమేశ్వర్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు.ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామపంచాయతీ పరిధిలో హెల్త్ సబ్ సెంటర్ భవనాన్ని మంజూరు చేయాలని కోరుతూ ఏ ఎన్ ఎంలు, ఆశ వర్కర్లు వినతి పత్రాన్ని అందజేశారు.

## ప్రజల భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

తెలిపారు.గ్రామ సదస్సుల్లో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత రిజిస్టర్లలో ఖచ్చితంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు.ఇంతకుముందు కలెక్టర్ సమీపంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలు ప్రారంభానికి ముందే విద్యార్థులకు అవసరమైన అన్నీ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తాహసిల్దార్లు సర్వరాజ్, శ్రీకాంత్, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను విక్రయిస్తే పీడీ యాక్ట్

- **ఎల్కతుర్తి సీఐ పులి రమేష్...**



**భీమదేవరపల్లి, జూన్ 04(జనం సాక్షి) :** నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ హెచ్చరించారు. మండలంలోని ములకనూరులో విత్తన దుకాణలను బుధవారం సీఐ పులి రమేష్,ములకనూరు ఎస్సై సాయిబాబు తో కలిసి తనిఖీ చేపట్టారు. దుకాణంలోని ఉన్నటువంటి వివిధ రకాల కంపెని విత్తనాలు,స్టాక్ రిజిస్టర్లు,బిల్ బుక్కులు,ఇన్వాయిసులు లైసెన్సు,స్టాక్ బోర్డు,క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు లూసుగా వ్యాపారం చేయకూడదని సూచించారు.రైతు వారిగా విక్రయాల వివరాలతో కూడిన రిజిస్టర్లను తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆమోదిత పొందిన విత్తన ప్యాకెట్లను రైతులకు అంది ఇవ్వాలని అందించే క్రమంలో తప్పనిసరిగా ప్రతి రైతుకు రసీదు ఇవ్వాలని అన్నారు.ప్రతిరోజు విక్రయించిన విత్తనాలను ప్రత్యేకంగా రిజిస్టర్ లో రైతుల పేర్లతో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, విడిగా విత్తనాలు అమ్మకూడదని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విత్తన ప్యాకెట్లను రైతులకు విక్రయించాలి,అధిక ధరలకు విక్రయించి నట్లయితే పీడీ యాక్ట్ కేసు నమోదు చేసి సంబంధిత డీలర్ లైసెన్సును శాశ్వతంగా రద్దు చేయబడుతుందని,చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని విత్తన డీలర్లను హెచ్చరించారు.